
మెట్‌కానిగూడలో అగ్ని ప్రమాదానికి గురైన శ్రీలక్ష్మి టెంట్‌హౌస్ నిర్వాహకుడికి భరోసా కల్పిస్తున్న ఎమ్మెల్యే


సుభాష్‌నగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే వివేకానంద్


ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కైసర్‌నగర్‌కు చెందిన సగర సంఘం నాయకులు


చర్చిగాగిల్లాపూర్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిలర్లు

# బంగారు తెలంగాణ బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## • కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి • కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద్


ఒక్కొక్క అడుగు వివేకన్నతో నడువుపాట సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్:** బంగారు తెలంగాణ బీఆర్ఎస్‌తోనే సాధ్యమని.. ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలపాలని... రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధించడానికి కారు గుర్తుపై ఓటేయాలని ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద్ అభ్యర్థించారు. చింతల్‌లోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం బీఆర్ఎస్ నాయకుడు అనాథ బంధు సేవా సేన అధ్యక్షుడు మొండి సాయికృష్ణ ఆధ్వర్యంలో గాయకుడు స్వామి పాడిన పాట ‘ఒక్కొక్క అడుగు వివేకన్నతో నడువు’పాట సీడీని ఎమ్మెల్యే వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుదాస్, సిరాజ్, మోసిన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

◆ గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడలో అగ్ని ప్రమాదానికి గురైన శ్రీలక్ష్మి టెంట్ హౌస్‌ను ఎమ్మెల్యే వివేకానంద్ సందర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, అధైర్యపడొద్దని టెంట్ హౌస్ నిర్వాహకుడు నవీన్‌కు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

◆ సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పోలే శ్రీకాంత్, అడప శేషు, ఎం.ఎస్. వాసు ల ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆకెశెట్టి రంగా తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వివేకానంద్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కె. సత్యనారాయణ, ఓం రెడ్డి, సాయిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి లు తదితరులు పార్టీలో చేరారు.

◆ గాజులరామారం బీఆర్ఎస్ నాయకులు కిషోర్, శ్రీనివాస్, సాయిబాబా, అజయ్ గుప్తాల ఆధ్వర్యంలో కై సర్ నగర్‌కు చెందిన సగర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సగర సంఘం అధ్యక్షుడు వంశీకృష్ణ, సభ్యులు వెంకటేష్, కాశిరామ్, లక్ష్మయ్య, చిన్న బలవీరు, బలరామ్, జానకిరామ్, కురుమూర్తి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ రామ్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్, చిన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.

◆ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాపు సంఘం నాయకులు విల్లా మూర్తి ఆధ్వర్యంలో కాపు సంఘం నాయకులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పుష్పాల అర్జునరావు, వెంకట్, తోట రాధా మోహన్, పల్లి శెట్టి శ్రీనివాసు, నాగరాజు, మాధవ్, వికాస్, సుజిత్ కుమార్, పులీసా, రౌతు గౌరీ శంకర్ తదితరులు పార్టీలో చేరారు.


ఎమ్మెల్సీ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాపు సంఘం నేతలు

◆ బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ చర్చిగాగిల్లాపూర్‌లోని సెయింట్ ఇగ్నటినేషన్ చర్చిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జోష్న సుధాకర్‌రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు జయరాజ్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, మధురెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ రంగారెడ్డినగర్ డివిజన్ రంగారెడ్డి నగర్‌కు చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు షేక్ మహబూబ్ అలీ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. ఎండీ. ఫెరోజ్, హర్షద్ మీర్జా, ఆరిఫ్, హాజీ, సల్మాన్, హబీబ్, సలీం, ఇమాయత్, షావాజ్, రఫీక్, ఆసిఫ్, బాబురావు, అజీమ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

# ఎన్నికల విధులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

## • సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

**జీడిమెట్ల:** ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్‌పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులకు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల విధుల్లో పోలీసులు ఓటు వేసే ప్రజలకు భద్రత కలిగించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోలీస్ అధికారులు కిందిస్థాయి సిబ్బందితో కలిసి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పోలీసులు ఏ ఒక్క పార్టీకి గాని నాయకుడికి గాని సహకారం అందించవద్దని తెలిపారు.

**విధులకు భంగం కలిగిస్తే కఠినంగా ఉండండి..**

ఎన్నికల విధులకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యక్తులు ప్రవర్తిస్తే అలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. అలాంటి వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల మీద అవగాహణ కలిగేలా అఫీసర్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలీసులు ప్రజలకు అవకాశం కల్పించాలని అన్నారు.

**ఎన్నికల్లో పోలీసులు పాత్ర కీలకమైనది..**

ఎన్నికలు జరిగే సమయంలో పోలీసులు కీలక పాత్ర వహించాలని నిర్దేశించారు. ప్రధాన పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే అవకాశాలు ఉన్నందున పోలీసులు గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల్లో గొడవలు చేసే వారిని ముందుగానే గుర్తించి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో బాలానగర్ డీసీపీ శ్రీనివాసరావు, మేడ్చల్ డీసీపీ శబరీష్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు, ఎస్బీ డీసీపీ అశోక్‌కుమార్, ఎస్బీఏ డీసీపీ రవికుమార్, ఏడీపీసీలు, ఏసీపీలు, ఇన్స్‌పెక్టర్‌లు, ఎస్‌హెచ్‌ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ బరిలో 15 మంది

- బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ
- నియోజకవర్గంలో 6.99లక్షల మంది ఓటర్లు
- ఓటర్లు ఎవరికి మెజార్టీ ఇస్తారో డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే..


కేపీ వివేకానంద్ (బీఆర్ఎస్) | కూన శ్రీశైలంగౌడ్ (బీజేపీ) | కొలను హన్మంత్‌రెడ్డి (కాంగ్రెస్) | సాయికుమార్ (ఇండిపెండెంట్)

**కుత్బుల్లాపూర్:** అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడే అభ్యర్థుల వివరాలు కుత్బుల్లాపూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు వెల్లడించారు. ఇప్పటికే మూడు పర్యాయాలు ఒకరిపై ఒకరు పోటీపడ్డ ఎమ్మెల్యే వివేకానంద (బీఆర్ఎస్), మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ (బీజేపీ), నాల్గోసారి బరిలో ఉండగా ఒకసారి ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి (కాంగ్రెస్), తమ తమ అదృష్టాన్ని పరీక్షించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

◆ నియోజకవర్గంలో మొత్తం 32 మంది నామినేషన్‌లు దాఖలు చేయగా వాటిలో పదిమంది స్క్రూట్నీలో తొలగించారు.15వ తేదీతో విత్‌డ్రా, పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను ప్రకటించే సమయానికి ఏడుగురు అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకోవడంతో 15మంది బరిలో ఉన్నారు. ఒకే ఒక్క ఈవీఎం ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

◆ **బరిలో హేమాహేమీలు.. సై అంటున్న అభ్యర్థులు..**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మొత్తం 6.99లక్షల మంది ఓటర్లు ఉండగా బరిలో ఉన్న 15మంది తమకు అనుకూలంగా ఉన్న వాటిని ప్రచారాస్త్రంగా మలుచుకుని ముందుకు సాగే పనిలో పడ్డారు. ప్రధాన పార్టీల నుంచి హేమాహేమీలు పోటీలో ఉండగా స్వతంత్ర, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి పలువురు పోటీలో ఉన్నారు. ముఖ్యంగా విద్యార్థి సంఘం నాయకుడు సాయికుమార్ పంతుల పోటీ విషయం ఆసక్తిగా నెలకొంది. తెలంగాణాలో నిరుద్యోగ శాతం 65 ఉందని 25లక్షల పట్టభద్రులు ఉద్యోగాల కొరకు నిరీక్షణ చేస్తున్నారన్నారు.

◆ రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తానని ఐదు సంవత్సరాల్లో మాట ఎత్తకుండా తిరిగి ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటని విద్యార్థి సంఘం నేత సాయికుమార్ పంతుల ‘సాక్షి’తో అన్నారు. తప్పకుండా ప్రతి నిరుద్యోగి తనకు ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా వివిధ పార్టీల మద్దతుతో బరిలో ఉన్నవారు తమదైన శైలిలో ప్రచారంలో మునిగితేలారు. ఏది ఏమైనా నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో అభ్యర్థుల విజయం ఆధారపడి ఉంది.

## 24నుంచి ప్రీ క్రిస్మస్ వేడుకలు

**మాదాపూర్:** ప్రజాక్షేమం, శాంతి, శ్రేయస్సును కాంక్షిస్తూ ప్రీ క్రిస్మస్ వేడుకలను ఈనెల 24, 25 ,26వ తేదీలలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు విద్యావేత్త జీసీకే కన్వీనర్ డా. డబ్ల్యూ ఎఫ్ కుముయి తెలిపారు. ప్రతిరోజు సా.5గంటలకు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

## కోటి దీపోత్సవానికి ప్రత్యేక బస్సులు

**జీడిమెట్ల:** కార్తీకమాసంలో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమానికి ఎన్టీఆర్ స్టేడియానికి వెళ్లే భక్తుల కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు జీడిమెట్ల డీఎం విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి సాయంత్రం 4 నుంచి 5గంటలకు గండిమైసమ్మ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు బస్సులు బయల్దేరుతాయని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి రాత్రి 9.45గంటలకు, 10గంటలకు బస్సులు బయల్దేరి గండిమైసమ్మ వరకు వస్తాయని తెలిపారు.ఈ ప్రత్యేక సౌకర్యాన్ని భకులు వినియోగించుకోవాలని డీఎం కోరారు.

# మార్పు కావాలంటే బీజేపీ రావాలి

## • కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి • కుత్బుల్లాపూర్ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

**కుత్బుల్లాపూర్:** తెలంగాణాలో గడీల పాలనను అంతం చేసేందకు.. మార్పు కోసం బీజేపీకి ఓటేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు బుధవారం శ్రీశైలంగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందన్నారు. రాష్ట్ర ప్రజానీకం అన్ని విధాలుగా మోసపోయారన్నారు. బంగారు తెలంగాణ సాధనలో ప్రజలు బీజేపీకి మద్దతు తెలపాలని కోరారు. సుధాకర్, వంశీ, బండ రమేష్, గణేష్, ఉప్పర మల్లేష్, లక్ష్మణ్, ఆంజనేయులు, అంజిరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

**ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమ్మేళనం...**

◆ నిజాంపేట్‌లో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనానికి బీజేపీ అభ్యర్థి శ్రీశైలంగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు బీజేపీకి మద్దతు తెలుపుతూ వచ్చే ఎన్నికల్లో శ్రీశైలంగౌడ్‌ను గెలిపిస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రకాష్ గుప్తా, ఉప్పల చంద్రశేఖర్, సామ్రాజ్యలక్ష్మి, వెలగ శ్రీనివాస్, పోలిశెట్టి శ్రీనివాస్ గుప్తా, బిజెపి నిజాంపేట అధ్యక్షుడు ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

◆ అదే విధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లతో శ్రీశైలంగౌడ్ ప్రత్యేకంగా సమావేశమై తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

◆ చింతల్ హెచ్ఎంటీ గ్రౌండ్‌లో వాకర్స్‌ను పలకరిస్తూ శ్రీశైలంగౌడ్ ప్రచారం చేశారు.సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికి చేరాలంటే బీజేపీ ఓటేయాలని కోరారు.

◆ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు అయ్యప్ప మాలాధారులు ఆశీస్సులు అందజేశారు. గాజులరామారంలోని బీజేపీ కార్యాలయంలో జన జాతీయ గౌరవ దివాస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన అల్లూరి, రాంజీ గోండుల చిత్రపటాలకు శ్రీశైలంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

◆ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా 2021 నుంచి జన జాతీయ గౌరవ దివాస్‌ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఆదివాసీల హక్కుల సాధనకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఆదివాసి గిరిజనులకు చెందిన మహిళను రాష్ట్రపతి పదవి ఇచ్చి గౌరవించామన్నారు.

◆ సూపర్ మాక్స్ కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సందర్శించి సాంఘీభావం తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.


మల్లంపేట్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో పార్టీలో చేరిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

◆ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాపు సంఘం నాయకులు కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతు ఇచ్చారు. చింతల్ షా థియేటర్ నుంచి కల్పనా సొసైటీ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన కాపు సంఘం నాయకులు అనంతరం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపు సేవాసమితి అధ్యక్షుడు దుర్గారావు, సత్యనారాయణ, శివ, యేసు బాబు, గొట్టి రమణ, పుప్పాల మధు, రామచంద్రరావు, సూర్యచంద్రరావు, గణేష్‌నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.


నిజాంపేట్‌లో ఆర్యవైశ్య సంఘం సమావేశంలో మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్


జన జాతీయ గౌరవ్ దివస్‌లో భాగంగా రాంజీ గోండు, అల్లూరి సీతారామరాజు చిత్రపటాలకు నివాళులర్పిస్తూ..


కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సెల్ఫీ దిగుతున్న కూన శ్రీశైలంగౌడ్


బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతు తెలుపుతున్న కాపు సంఘం నాయకులు

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**కుత్బుల్లాపూర్:** విద్యుత్ ఫీడర్ లైన్ల నిర్వహణ, తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో ఆటంకాలు కలుగనున్నాయని పేట్‌బషీరాబాద్ ఏఈ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11కేవీ ఎన్‌సీఎల్ నార్త్ ఫీడర్ పరిధిలోని కేవీఆర్ ఫంక్షన్‌హాలు, విజయశాంతి ఎన్‌క్లేవ్, శివారెడ్డి గోదాములు, ఎన్‌సీఎల్ స్విమ్మింగ్ పూల్, సాయిబాబా ఆలయం, ప్రజెయ్ ఆపార్ట్‌మెంట్స్, మనభూమి ఎన్‌క్లేవ్, వెన్‌సాయి అపార్ట్‌మెంట్‌లో ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు

**దూలపల్లి ఫీడర్ పరిధిలో...**

◆ దూలపల్లి ఫీడర్ పరిధిలోని అశోక -ఏలా-మైసన్, శ్రీచైతన్య స్కూల్ రోడ్డు, దూలపల్లి గ్రామం, కాజీగూడ ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు...

**వెన్‌సాయి ఫీడర్ పరిధిలో..**

◆ వెన్‌సాయి ఫీడర్ పరిధిలోని జయభేరి గార్డెన్ సొసైటీ, కేవీఆర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

**బాచుపల్లి ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో...**

◆ నిజాంపేట్: బాచుపల్లి ఫ్లైఓవర్ పనుల నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ నిజాంపేట్, ఎస్ఎల్‌జీ, ఎస్ఎంఎస్, మా విల్లాస్ ఫీడర్ల పరిధిలోని బాచుపల్లి సిగ్నల్స్ నుంచి శిఖర విల్లాస్ వరకు, నిజాంపేట్ రోడ్డు నుంచి ఎస్ఎల్‌జీ ఆస్పత్రి, పెట్రోల్‌బంక్, ఎస్బీఆర్ ప్రైడ్, ఎస్‌వీఎం ఫంక్షన్‌హాల్ తదితర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## 41రోజుల పాటు అయ్యప్ప స్వాములకు అన్నదానం

**సుభాష్‌నగర్:** అయ్యప్ప మాలధారులకు 41 రోజు పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీఏసీఎస్ చైర్మన్ గరిసె నరేందర్ రాజు తెలిపారు. దూలపల్లిలోని అయ్యప్ప దేవస్థానంలో ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటల నుంచి 2గంటల వరకు అన్నదాన కొనసాగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అయ్యప్పస్వాములైన ఇక్కడ భోజనం చేయొచ్చని తెలిపారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన కార్మిక నాయకులు

**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తానని కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. ఈ నెల 23న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డికి మద్దతుగా నిర్వహించనున్న కార్మిక సదస్సుకు రావాలని కోరుతూ బుధవారం ఆయన తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. హరి, కిరణ్ పటేల్, పవన్ కుమార్, ఆనంద్, దేవేందర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జల్దా బాలమణి సేవలు చిరస్మరణీయం

**రంగారెడ్డినగర్:** మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జల్దా బాలమణి వెంకటేశం సేవలు చిరస్మరణీయమని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్ అన్నారు. గాంధీ నగర్‌లోని బాలామణి స్వగృహంలో బుధవారం జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి కార్పొరేటర్ హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై గాంధీనగర్ పరిసర గ్రామాల సమస్యల పరిష్కారం కోసం బాలామణి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జల్దా రాఘవులు, మాజీ వైస్ చైర్మన్ జయరామ్, ఖజామియ, లక్ష్మి నాథ్, అబ్దుల్ ఖాదర్, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికాసానికి గ్రంథాలయాలు తోడ్పాటునందిస్తాయి


భారతవాణి, గోపబాల శతకం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సీహెచ్ఎస్‌వీ కృష్ణ

**నిజాంపేట్:** బాలల విజ్ఞానానికి, వికాసానికి గ్రంథాలయాలు తోడ్పాటునందిస్తాయని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ విభాగ ఏసీపీ సీహెచ్ఎస్‌వీ కృష్ణ అన్నారు. ప్రగతినగర్ సుందరయ్య భవన్‌లోని సావిత్రిబాయిఫూలే గ్రంథాలయం బుధవారం జరిగిన కార్యక్రమానికి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లల తెలుగు కథా పఠనాన్ని ఆయన ప్రశంసించారు. బట్టీ పట్టే చదువులను విడనాడి సృజనాత్మకత, కాన్సెప్ట్‌లతో కూడిన విధానాన్ని అవలంభించాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమన్వయకర్త సాధనాల వెంటస్వామినాయుడు, గ్రంథాలయ కమిటీ కన్వీనర్ అచ్యుత రామయ్యలు మాట్లాడుతూ పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే గ్రంథాల పఠనం ఎంతో ముఖ్యమని, గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా యనమంద్ర లక్ష్మి రచించిన భారతవాణి, పార్ల గోపాలరావు రచించిన గోపబాల శతకం పుస్తకాలను కవులు అరువా రవీంద్రబాబు, లోకనాథం, కృష్ణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుందరయ్యభవన్ కన్వీనర్ మల్లయ్యాచారి, చెస్ కోచ్ శ్రీనివాస్‌రాజు, లైబ్రరీ ఇన్‌చార్జ్ జయబాబు, సామాజిక కార్యకర్త రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసిన రోడ్లకు క్యూరింగ్ లేదు!

### పర్యవేక్షణపై అధికారులపై ధ్యాస లేదు



**చింతల్:** ఇటీవల వేస్తున్న రోడ్లు నాసిరకంగా వేస్తున్నారని చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ వాసులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో పలు బస్తీల్లో చేపడుతున్న ఈ రోడ్లు కాంట్రాక్టర్లు హడావుడిగా పూర్తి చేస్తున్నారు. ఇప్పటి వరకు వేసిన రోడ్లు కనీసం రెండు రోజులు కూడా క్యూరింగ్ చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు. కొన్ని గల్లీలలో సైతం కనీసం క్యూరింగ్ కోసం మట్టి కుప్పలను సైతం ఏర్పాటు చేయకుండా రోడ్డు వేసి వాహనాలకు అనుమతిస్తుండడంతో రోడ్లు శిథిలమయ్యే అయ్యే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాసు పలకడంతో ఇష్టానుసారంగా రోడ్డు పనులు పూర్తి చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. నాలుగు కాలాల పాటు మన్నే విధంగా నూతనంగా వేస్తున్న సీసీ రోడ్లపై దృష్టి సారించి నాసిరకంగా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నిధులు మంజూరైనా అసంపూర్తి పనులు


అసంపూర్తిగా పనులు పూర్తి చేసిన శ్మశానవాటిక భవనం

**చింతల్:** డివిజన్ భగత్‌సింగ్‌నగర్ విజయనగర్ కాలనీ మధ్యలో ఉన్న శ్మశానవాటికకు రూ.10లక్షల నిధులు కేటాయించారు. నిధులతో ఓ భవనం నిర్మించి అందులో మౌలిక వసతుల కల్పనకు పలు విధాలుగా నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. సదరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ భవనానికి అక్కడక్కడ కొంత మేర ప్లాస్టరింగు చేయకుండా రంగులు వేశాడు.

◆ కొన్నాళ్ల తర్వాత సదరు కాంట్రాక్టర్ కు అధికారులు బిల్లులు మంజూరు చేసినట్లు స్థానికులు కిందిస్థాయి రాజకీయ నాయకులు పేర్కొంటుండడం చూస్తే అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాసు పలికే విధంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్కడక్కడ ప్లాస్టరింగ్ చేయాల్సి ఉన్న కాంట్రాక్టర్, కార్పొరేటర్ గాలికి వదిలేయడం వల్లే భవనం అసంపూర్తిగా ఉన్న రంగులు వేయడం సాధ్యమైందని వాపోతున్నారు.